ప్రజాశక్తి

శనివారం 5 ఆగస్టు 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

డిప్లొమా అడ్మిషన్లు ఎప్పుడు?

- రెండు నెలలుగా నిలిచిన ప్రక్రియ
- ఇతర కోర్సులకు వెళుతున్న విద్యార్థులు



ప్రజాశక్తి-గుంటూరు

ఇంజినీరింగ్ విద్యలో కీలకమైన పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల సీట్ల భర్తీలో ఈసారి తీవ్ర జాప్యం నెలకొన్నది. ఈ ఏడాది అడ్మిషన్ల ప్రక్రియ చాలా వేగంగా ప్రారంభించినా ఆదిలోనే హంసపాదు పడింది. గత రెండు నెలలుగా అడ్మిషన్ల ప్రక్రియ నిలిచింది. దీనిపై ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన లేదు. దీంతో జిల్లాలో వేలాది మంది డిప్లొమా కోర్సులు అభ్యసించాలని భావిస్తున్న విద్యార్థులు ఇతర కోర్సులకు వెళ్లిపోతున్నారు. ఇప్పటికే చాలామంది ఇంటర్, ఇతర కోర్సుల్లో చేరినట్లు తెలుస్తోంది.

తొలుత ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 15 నాటికి విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ ఇప్పటికీ అడ్మిషన్ల కేటాయింపు పూర్తి కాలేదు. కౌన్సెలింగ్‌లో జాప్యం ఈ ఏడాది డిప్లొమా కోర్సుల్లో అడ్మిషన్లపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తం అవుంఎంది. ఇప్పటికే సరైన ఆదరణ లేక కునారిల్లుతున్న పాలిటెక్నిక్ కాలేజీలు ఇలాంటి చర్యల వల్ల మరింత ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది మే 10వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించి, 20న ఫలితాలు విడుదల చేశారు. జూన్ మొదటి వారంలో అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసి, కాలేజీలను ఎంపిక చేసుకోవాల్సిన సమయంలో కౌన్సెలింగ్ నిలిచిపోయింది. రెండు నెలలుగా విద్యార్థులు ఎదురు చూశారు. కానీ దీనిపై ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటనేమీ విడుదల కాలేదు. దీంతో పాలిటెక్నిక్ విద్యను అభ్యసించాలని భావించిన చాలా మంది రెండు నెలలపాటు ఎదురు చూసి, ఇతర కోర్సులకు వెళ్లిపోయారని తెలుస్తోంది. కాగా ఒక వారంలో కాలేజీల ఎంపికకు ఆప్షన్లకు అవకాశం ఇస్తారనే సమాచారం ఉన్నతాధికారుల నుండి వచ్చినట్లు తెలిసింది. విద్యార్థులు చాలామంది ఇతర కోర్సులకు వెళ్లిన నేపథ్యంలో ఎంత మేరకు డిప్లొమా సీట్లు భర్తీ అవుతాయోననే అనుమానం నెలకొన్నది. సివిల్, మెకానికల్ వంటి కోర్ బ్రాంచీల్లో పెద్ద సంఖ్యలో సీట్లు మిగిలిపోయే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

గుంటూరు జిల్లాలో గుంటూరు, క్రోసూరు, నల్లపాడు, పొన్నూరు, రేపల్లె ప్రాంతాల్లో ఏడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. బీటెక్ చేయాలని భావించే వారు ఇంటర్ కంటే

▶ 2లో



2 లో

గుంటూరులో డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

గుంటూరు, నరసరావుపేటలో డిఇఒ ఆఫీసు ఎదుట యుటిఎఫ్ ధర్నాలు



నరసరావుపేటలో డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్మికులు ధర్నా

2 పేజీ

వైద్యవిద్య సీట్ల వ్యవహారం ఆపాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన వార్త మెయిన్‌లో

7, 8 తేదీల్లో కలెక్టరేట్ వద్ద విఆర్ఎల ధర్నా

5లో

ఒక్కరికీ దక్కని సిసిఆర్‌సి కార్డులు

- దేవాదాయ శాఖ ఉత్తర్వులిచ్చినా క్షేత్రస్థాయిలో అమలు ఏది?
- సాగుదార్లకు కౌలురైతు గుర్తింపు కార్డులతోపాటు ఈ-క్రాప్‌లో నమోదు చేసి పంట రుణాలివ్వాలి : కౌలురైతు సంఘం

2 లో



కార్మిక శాఖాధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కార్మిక శాఖ కలుగజేసుకోవాలి

ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలలో వేతన సవరణకై కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణకు, ఇతర ప్రధాన సమస్యల పరిష్కారానికి కార్మిక శాఖ కలుగ చేశాసుకోవాలని విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ నాయకులు కోరారు. శుక్రవారం స్ట్రగుల్ కమిటి ఆధ్వర్యంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సుభానికి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా నాయకులు సి.హెచ్.నాగబ్రహ్మాచారి, డి.వెంకటేశ్వరరావు, ఎస్.గురుబ్రహ్మం,

▶ 2లో

డీఎస్సీ కోసం 5 లక్షల మంది నిరీక్షణ

- వైసిపి వచ్చాక ఒక్క నోటిఫికేషనూ ఇవ్వలేదు
- 2 వేలకుపైగా టీచర్ పోస్టులు ఖాళీ
- గుంటూరు ఛానల్ విస్తరణకు నిధులు వెంటనే కేటాయించాలి :ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

రాష్ట్రంలో 20 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా దాదాపు 5 లక్షల మంది డీఎస్సీ కోసం నిరీక్షిస్తున్నారని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చెప్పారు. వైసిపి అధికారంలో వచ్చిన తర్వాత ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, సత్వరమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెదనందిపాడుకు శుక్రవారం

▶ 2లో



మాట్లాడుతూన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పక్కన పాశం రామారావు తదితరులు

డిప్లొమా అడ్మిషన్లు ఎప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

డిప్లొమా కోర్సుల మంచిదనే భావన ఉంది. బీటెక్ చేయలేకపోయినా డిప్లొమాతో ఉద్యోగావకాశాలు ఉండటంతో పేద విద్యార్థులు ఈ కోర్సుల పట్ల ఆసక్తి చూపిస్తుంటారు. ప్రభుత్వ కాలేజీల్లో డిప్లామా విద్యకు మంచి డిమాండ్ ఉంది. గుంటూరు నగరంలో బాలికల కోసం హాస్టల్ వసతితో కూడిన విద్య ఉండటంతో ఈ కాలేజీకి రాష్ట్రంలోని పలు జిల్లాల విద్యార్థులూ వచ్చి చేరుతారు. గార్మెంట్ టెక్నాలజీ వంటి రాష్ట్రంలో ఎక్కడా లేని కోర్సు కూడా ఇక్కడ ఉంది. నల్లపాడులోని ఎంబిటిఎస్ కాలేజీలో అడ్మిషన్లకూ మంచి డిమాండ్ ఉంది. అయితే ఇప్పుడా పరిస్థితి ఉంటుందా? లేదా? అన్నది వేచి చూడాలి. ఇక అనేక ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ డిప్లొమా కోర్సులు నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో కలిపి సుమారు 4 వేలకుపైగా సీట్లు ఉంటాయి. ఈసారి అందులో సగమైనా భర్తీ అవుతాయో లేదో అనుమానమే.

డీఎస్సీ కోసం 5 లక్షల మంది నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన ఆయన స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. 10,200 మంది కాంట్రాక్టు ప్రతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేస్తామని సిఎం హామీనిచ్చారన్నారు. అయితే నియమకాలను 2014 జూన్ 2 నాటికి ఐదేళ్లు పని చేసి ఉండాలనే నిబంధన వల్ల 4 వేల మంది అవకాశాలు కోల్పోయారని, ఈ నిబంధనలను రద్దు చేయాలని కోరారు. 1998లో డీఎస్సీ అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వాలని నిర్ణయించి 4,072 మందికి పోస్టులు ఇచ్చారని, మిగిలిన 2 వేల మందికీ న్యాయం చేయాలని కోరారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని కోరుతూ ఇప్పటికే నల్లమడ రైతు సంఘం తోపాటు రైతు సంఘాలు అనేక ఉద్యమాలు చేశాయని, ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చి అధికారిని కూడా నియమించిందని తెలిపారు. అయితే ప్రక్రియ ముందుకు సాగాలంటే భూ సేకరణకు అవసరమైన రూ.113 కోట్లు విడుదల చేయాలన్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శశిభూషణ్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్ విస్తరణ కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న మహిళ రైతుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం అమానుష చర్యన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు నిధులను వెంటనే మంజూరు చేయకుంటే జిల్లాస్థాయిలో పోరాటం చేస్తామని చెప్పారు. సమావేశంలో నాయకులు డి.రమేష్‌బాబు, కె.నాగేశ్వరరావు, జె.రామారావు, ఎన్.ఆచార్యులు, కె.హరిబాబు పాల్గొన్నారు.

కార్మిక శాఖ కలుగజేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పి.శ్రీనివాసరావు, జి.నాగరాజు మాట్లాడుతూ 2022 సంవత్సరం పిఆర్‌సి గడువు ముగిసి 16 నెలలు దాటినా కొత్త వేతన ఒప్పందానికి యాజమాన్యం సిద్ధంగా లేదన్నారు. తెలంగాణలో కంటే ఏపీలో 30శాతం తక్కువ జీతం పొందుతున్నారని తెలిపారు. తెలంగాణలో కాంట్రాక్టు స్కిల్ కార్మికులకు నెలకు రూ.43,160 ఇస్తుంటే, ఇక్కడ రూ.20,598 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని క్రమబద్ధీకరిస్తామని, ఇతర ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. జెఎల్‌ఎం గ్రేడ్-2లు ప్రాణాలు పిట్టల్లా రాలుతున్న కనీసం మానవతా దక్పథం లేదన్నారు. మరణించిన వారి స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారానికి సమ్మెకు పిలుపునిచ్చిన విద్యుత్ ఉద్యోగ, కార్మికులతో లేబర్ శాఖ చొరవ తీసు సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆగస్టు 17న విద్యుత్ సౌదాను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు బుజ్జి, చెన్నకేశవులు, కరిముల్లా, రంగన్న, మహేష్ పాల్గొన్నారు.

ఒక్కరికీ దక్కని సిసిఆర్‌సి కార్డులు

ప్రజాశక్తి - రాజుపాలెం

దేవాదాయ భూములను సాగు చేస్తున్న కౌలురైతులను ఈ-క్రాప్‌లో నమోదు చేయడంతోపాటు వారికి కౌలురైతు గుర్తింపు (సిసిఆర్‌సి) కార్డులు జారీ చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. మండలంలో చౌటపాపాయపాలెం, నెమలిపురి గ్రామాల్లో దేవాదాయ భూములను సాగు చేస్తున్న రైతులను వారు శుక్రవారం కలిసి మాట్లాడారు. ప్రభుత్వం నుండి అందుతున్న సహకారం, సాగు పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. తమకేమీ అందడం లేదని వారు చెప్పడంతో విఆర్‌ఓ, దేవాదాయ శాఖాధికారిని కలిసి పరిస్థితిని వివరించారు. దేవాదాయ భూములను సాగు చేసే వారికి కౌలురైతు గుర్తింపు కార్డు ఇవ్వాలనే ఆదేశాలున్నాయని, అయినా వాటిని ఇవ్వడం లేదని అడిగారు. అయితే దేవాదాయ శాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులు తమకు ఇంకా చేరలేదని, వస్తే దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారి సమాధానమిచ్చారు. సాగుదార్ల వివరాలను దేవదాయ శాఖ ఇవో తమకు అందిస్తే గుర్తింపు కార్డులు జారీ ప్రక్రియ చేపడతామని విఆర్‌ఓ చెప్పారు. ఇదిలా ఉండగా వివిధ అంశాలపై రాధాకృష్ణ, హరిబాబు మాట్లాడుతూ మండలంలోని ఐదు గ్రామాల పరిధిలో 250 మంది దేవాదాయ భూములను సాగు చేస్తున్నారని, వీరందరికీ సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్డుల మంజూరుకు దేవాదాయ శాఖ ఉత్తర్వులిచ్చినా పలు రకాల సాకులతో ఇంకా మంజూరు చేయలేదని అన్నారు. వ్యవసాయం అనేక ఒడితుడుకులతో సాగుతోందని, అయితే సాగుదార్లను ఈ-క్రాప్‌లో నమోదు చేయని కారణంగా వారికి రుణాలు, బీమా అందడం లేదని, సిసిఆర్‌సి కార్డులు లేని కారణంగా రాయితీలు, రైతు భరోసా వర్తించడం లేదని చెప్పారు. దేవాదాయ భూముల సాగుదారుల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రైతుభరోసాను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.



సాగుదార్లతో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

దేవాదాయ భూములను ఒకరి పేరుతో కౌలుకు ఇచ్చినా సబ్ లీజు కింద అనేకమంది ఇతరులు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో వాస్తవ సాగుదార్లనే ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కౌలుదార్లకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలివ్వాలన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ రాయితీలు, బీమా, రైతు భరోసా, ఇతర సదుపాయాలు వర్తించలేదని, అధికారులు ఇప్పటికైనా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి పిచ్చిరెడ్డి, వెంకయ్య, నాగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

గుంటూరు, నరసరావుపేటలో డిఇఒ ఆఫీసు ఎదుట యుటిఎఫ్ ధర్నాలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ప్రమోషన్లు, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతు యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల విద్యాశాఖ అధికారి కార్యాలయాల ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాల్లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం గుంటూరు డిఇఒ పి.శైలజకు వినతిపత్రం అందచేశారు. గుంటూరు ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ జూన్‌లో జిల్లాలో వేల మంది ఉపాధ్యాయులు ప్రమోషన్లు, బదిలీలు పొంది కొత్త స్థానాలకు వెళ్లారని, అయితే రెండు నెలలు గడుస్తున్నా వారికి జీతాల చెల్లించలేదని అన్నారు. బ్యాంకు ఇఎంఐలు చెల్లించాల్సిన వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎమ్‌డి.దౌలా, జిల్లా కార్యదర్శి ని ెఎా చ్ . ఆ ది నా రా య ు ణ , ఎమ్‌డి.షకీలాబేగం, కె.సాంబశివరావు, ఎం.గోవిందు, జి.వెంకటేశ్వరరావు, రంగారావు, శ్రీను పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా నరసరావుపేట ధర్నాలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి మాట్లాడుతూ పాఠాలు చెప్పడం, ప్రభుత్వం నిర్దేశించిన యాప్‌లలో వివరాలు పొందుపరచడం, నాడు-నేడు పనులు, విద్యా కానుక కిట్ల పంపిణీ, తదితర ప్రభుత్వం నిర్దేశించిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేస్తున్నా ఉపాధ్యాయులపై ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేస్తున్నామనే నెపంతో జీతాలను కావాలనే ఆలస్యం చేయటం కక్షపూరిత వైఖరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మంది ఉపాధ్యాయులకు రెండు నెలల వేతనాలు ఆగిపోయాయని, పల్నాడు జిల్లాలో 80 శాతం పైగా ఉపాధ్యాయుల జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు వేతనాలు కోసం రోడ్డెక్కడం గత 25-30 ఏళ్లలో ఎన్నడూ లేదన్నారు. ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేసి ఖజానా అధికారులకు పంపి తద్వారా జీతాలు చెల్లింపులో జాప్యం నివారించాల్సిన విద్యాశాఖ సరైన రీతులలో వ్యవహరించడం లేదని విమర్శించారు. ఈ కారణంగా ఉపాధ్యాయులు బ్యాంకు లోన్ చెల్లించలేక డిఫాల్ట్‌గా మారటమే కాకుండా అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తోందన్నారు. విద్యా సంవత్సరం మొదటి నెల అవటం కళాశాలలో చదివే తమ బిడ్డల ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు. ఊపిరి సలపని ప్రభుత్వ పథకాల అమలతో ఉపాధ్యాయులు సతమవుతు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన పరిస్థితుల్లో అదనపు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఇవన్నీ పట్టని ఉన్నత స్థాయి విద్యాశాఖ అధికారులు చిన్న అంశాలనే లోపాలుగా చూపుతూ ఉపాధ్యాయులలో మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిరసనలో జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహన్‌రావు, ఎ.భాగ్యశ్రీదేవి, కోశాధికారి జె.వాల్యానాయక్, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు శౌరి రాణి, కె.తిరుపతిస్వామి, జి.వెంకటేశ్వర్లు, కాంతారావు, జమాల్, అరుణ్ కుమార్, సుందర్‌రావు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం కోసంప్రచారం



ప్రజాశక్తి-ఈపూరు : విజయవాడలో ఈనెల 9న నిర్వహించే మహాధర్నా జయప్రదం కోసం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఈపూరులో శుక్రవారం ప్రచారం చేశారు. సిఐటియు నాయకులు హనుమంత రెడ్డి, మేడికొండ దేవసహాయం, సిపిఐ నాయకులు ఎస్.బ్రహ్మయ్య, యు.రామారావు, పరమేశ్వరరావు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్మికులు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటినా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్నీ అమలు చేయలేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో ఆయన ప్రసంగించారు. ధర్నా అనంతరం తర్వాత కలెక్టరేట్ గేటు వరకూ ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. తర్వాత జిల్లా పంచాయతీ అధికారి ఆర్.కేశవరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ధర్నాలో నేతాజి మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, చిరు ఉద్యోగులందరికీ కనీసం రూ.10వేలు వేతనం ఇస్తామని వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయలేదని, సమాన పనికి సమాన వేతనం కూడా అమలు చేయడం లేదని అన్నారు. ఒకే పని చేస్తున్న పంచాయతీ కార్మికులు వేర్వేరు పంచాయతీలలో వేర్వేరు జీతభత్యాలు తీసుకుంటున్నారని, ఇప్పటికీ నూటికి 70 మంది పంచాయతీ కార్మికులు రూ.10 వేల కంటే తక్కువ జీతం పొందుతున్నారని, అవి కూడా ఆరేడు నెలలు పెండింగ్‌లో ఉంటున్నాయని తెలిపారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్.రామారావు మాట్లాడుతూ చాలా పంచాయతీల్లో యూనిఫారం కూడా మూడు నాలుగేళ్ల నుండి ఇవ్వడం లేదని, ఆదాయం ఉన్న పంచాయతీల్లోనూ ఏళ్ల తరబడి జీతాలు పెంచట్లేదని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.సుబ్బారావు, మోహన్, బి.ప్రభాకరరావు, పి.ఆదిలక్ష్మి, కె.రాజకుమారి, ఎన్.రాహేలమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం: టిడిపి విమర్శలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతినేని శ్రీనివాస్ విమర్శించారు. పుంగనూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గాన్ని అడ్డగించడం, తెలుగుదేశం వారిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రం దుగ్గిరాలలోని శివాలయం సెంటర్ వద్ద శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో దాడి జరిగితే వారు ప్రేక్షక పాత్ర వహిస్తూ దెబ్బలు తగిలిన వారిపై లాఠీచార్జి చేశారని విమర్శించారు. మండల అధ్యక్షుడు కేశంనేని శ్రీఅనిత మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సిగ్గుపడే విధంగా వైసిపి వారు ప్రవర్తిస్తున్నారని, జర్నలిస్టులపై కూడా దాడి చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వెంకటరావు, వి.శ్రీకష్ణ ప్రసాద్, చంటి, బుస నాగరాజు, ఎన్.రవి, ఎం.సత్యనారాయణ, వి.సుధాకర్, హర్ష పాల్గొన్నారు.



'సులభతరంగా ఇంగ్లీషు నేర్చుకుందాం'

- 6వ తేదీన మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఉచిత ఇంగ్లీషు శిక్షణ
- కరపత్రాల ఆవిష్కరణ, ఉపాధ్యాయులతో సమావేశాలు



కరపత్రాల ఆవిష్కరిస్తున్న పి.మురళీకృష్ణ, జి.సుబ్బారెడ్డి తదితరులు

ప్రజాశక్తి-తాడేపల్లి

'సులభంగా ఇంగ్లీషు నేర్చుకుందాం' అంటూ మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నిర్వహించనున్న ఉచిత ఇంగ్లీషు శిక్షణా కార్యక్రమానికి సన్నాహాలు పూర్తయ్యాయి. ఇప్పటికే పాఠశాలల్లో ప్రచారం, బ్రోచర్ల ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ అధ్యక్షతన శుక్రవారం అమరావతి ఐకాన్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్థానిక బైపాస్‌రోడ్డులోని సిఎస్ఆర్ కల్యాణ మండపం సమీపంలోని అమరావతి ఐకాన్ అపార్టు మెంట్లోని హాల్లో ఆదివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ ఉంటుందని చెప్పారు. ప్రస్తుత సమాజం ఇంగ్లీషు భాష యొక్క ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో విద్యార్థులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఇంగ్లీషు భాషపై పట్టు సాధించడంతో పాటు వ్యక్తిత్వ వికాసంపై 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల కళాశాల విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని చెప్పారు. పార్ట్స్ ఆఫ్ స్పీచ్, సింపుల్ ఇంగ్లీష్ తదితర విషయాల మీద బిఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ మేనేజర్ పి.రాజు (ఎంఎం హెచ్ఐ) శిక్షణ ఇస్తారని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి లక్ష్య సాధన నాయకత్వ లక్షణాలు, టీమ్ అభివృద్ధి, ప్లానింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ అంశాలపై ప్రొజెక్టర్ స్కీన్‌పై అవగాహన కల్పిస్తారని చెప్పారు. సమాజానికి ఎంతో సేవ చేయాలని ముందుకు వచ్చిన పి.రాజు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇప్పటికే అపార్టుమెంట్లలో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. తాడేపల్లి పట్టణం, మండలంలోని వేలాది మంది విద్యార్థులు ఉన్న జడ్‌పి హైస్కూల్, అరవింద, పెనుమాక జడ్‌పి హైస్కూల్లో బాలోత్సవం నిర్వాహకులు ప్రచారం నిర్వహించారు. ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు రావడానికి సుముఖంగా ఉన్నారు. మరిన్ని వివరాలకు 8790854540, 9246466115, 9848021115 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, కార్యదర్శులు జిఎస్ఆర్ మోహనరావు, శ్రీలక్ష్మి, యార్లగడ్డ సుబ్బారావు, నరసింహ, కొట్టె కరుణాకరరావు, నాగరాజు, సురేంద్ర, ఈదర రాజశేఖర్, మోహన్‌బాబు, డి.విజయబాబు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ బోల్తా

ప్రజాశక్తి-తాడేపల్లి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంటి సమీపంలో, అమరావతి కరకట్టపై ఇసుక టిప్పర్ శుక్రవారం బోల్తా పడింది. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తెలిసింది. అతి వేగంగా వెళ్తున్న టిప్పర్ కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి అరటి తోటల్లోకి బోల్తా కొట్టింది. డ్రైవర్ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని ఆసుపత్రికి తరలించారు.

చిన్న కొండ్రుపాడు సొసైటీ అధ్యక్షులుగా ఆళ్ల వీరస్వామి



వీరస్వామిని సత్కరిస్తున్న సర్పంచ్, ఎంపిటిసిలు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

చిన్నకొండ్రుపాడు సొసైటీ అధ్యక్షులుగా ఆళ్ల వీరస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా తమల పాలెం గ్రామం కోనంకి నాగరాజు తిక్కిరెడ్డి పాలెం గ్రామం నుండి నేలపాటి వేదమని ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ రత్నకుమార్, ఎంపీటీసీలు వెంకటేశ్వరరావు, మాణిక్యరావు పాల్గొన్నారు.

తుళ్లూరు సొసైటీ అధ్యక్షులుగా నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం



ప్రజాశక్తి - తుళ్లూరు: తుళ్లూరు సొసైటీ అధ్యక్షులుగా నాయుడు నాగేశ్వర రావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వైసిపి నియోజక వర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ మాటాడుతూ, కష్టపడి పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుం దన్నారు. ఆర్- 5 జోన్ పై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళుతుందన్నారు. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్నారు.

చంద్రబాబుపై రాళ్ళ దాడికి టిడిపి నిరసన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతిపక్షాలపై దాడి చేసి, నోరు నొక్కే ప్రయత్నం చేస్తే ఏమాత్రం సహించేది లేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. పుంగనూరులో టిడిపి అధినేత చంద్రబాబుపై జరిగిన రాళ్ళదాడికి నిరసనగా మార్కెట్ కూడలిలో ఆలపాటి సారధ్యంలో టిడిపి నాయకులు శుక్రవారం సాయంత్రం రాస్తారోకో చేశారు. సిఎం జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజా మాట్లాడుతూ ప్రాజెక్టులపై వివరించేందుకు చంద్రబాబు చేపట్టిన యాత్రతో జగన్‌కు గుబులు పట్టుకుందన్నారు. ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన గౌరవాన్ని విస్మరించి, రాళ్ళతో దాడి చేయించటం వైసిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

ప్రకటన

పల్నాడు జిల్లా, యడ్లపాడు మండలం, లింగారావుపాలెం గ్రామ నివాసియైన మామిళ్ళపల్లి రాజేశ్వరి భర్త వీరాంజనేయులు(లేటు) అనువారు వీరి ఏకైక కుమారుడయిన మామిళ్ళపల్లి వీరయ్య తండ్రి వీరాంజనేయులు గారి మరణ ధృవీకరణ పత్రం కొరకు అర్జీదఖలు పరచియున్నారు. మామిళ్ళపల్లి వీరయ్య గారి మరణ ధృవీకరణ పత్రం ఇచ్చుటకు ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులలోపు యడ్లపాడు మండలం తహాశీల్దారు వారి కార్యాలయం నందు తెలుపవలసినదిగా కోరడమైనది.

ఇట్లు
మామిళ్ళపల్లి రాజేశ్వరి

బహిరంగ ప్రకటన

మా క్లైంటు అయిన గుంటూరు జిల్లా, గుండవరం గ్రామం, చేబ్రోలు మండలం, డోర్ నెం.2-62, కాపురస్తులు టంకసాల రామస్వామి గారి కుమారుడు, టంకసాల సుబ్బారావు గారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ది. 06-08-2007న మా క్లైంటు పేరిటకి వారి తండ్రి గారైన టంకసాల రామస్వామి గారి వ్రాసి యిచ్చిన దఖలు దస్తావేజు నెం.1808/2007గా, రిజిస్టరు కాబడిన గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, చేబ్రోలు సబ్ డివిజన్, గుండవరం గ్రామ పంచాయితీలోని గొడవర్రు గ్రామం తాలూకు డి.నెం.378/బి5 య.1.89 శెంట్ల మింజుమలె య.1.62 శెంట్ల భూమికి సంబంధించి మరియు డి.నెం.275, య.8.40 శెంట్లు మింజుమలె డోర్ నెం.2-35, 365 చ.గ.లు గల యింటికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు ది.02-08-2023న సాయంత్రం 5 గం॥ల సమయంలో చేబ్రోలు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయ సమీపంలో గల జిరాక్సు షాపు వద్ద పై తెలిపిన ఒరిజినల్ దఖలు దస్తావేజు పోయినది. ఆ చుట్టు ప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల మాకు కానీ మా క్లైంటుకు గాని ఈ క్రింది తెలిపిన చిరునామా నందు అందజేయవలసినది. అట్లు కాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏ విధమైన అన్యాక్రాంతములు జరిపిన యెడల మా క్లైంటు తీసుకొను చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియచేయడమైనది.

G.C.S.Mallikharjuna Rao, B.Com., B.L.
cell: 9949727258

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 479/2021

గోతం లక్ష్మమ్మ .... వాది

వర్సస్

బింగి కాశయ్య .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

బింగి కాశయ్య తండ్రి వెంకటయ్య,
ఇప్పటం, SR రోడ్, 6వ బెటాలియన్ వెనుక వైపు (APSP), మంగళగిరి టౌన్, గుంటూరు జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 29-08-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-08-2023

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 21,578
మిర్చి ఎగుమతి	: 24,002
మిర్చి నిల్వ	: 9,173

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 23,000
నెం.5	14,000 - 20,500
273	10,000 - 10,000
341	10,000 - 20,500
సూపర్10	15,000 - 16,000
నాన్ ఎసి	
తేజ	10,000 - 23,700
బడిగి	12,000 - 25,500
దేవనూరు డీలక్స్	12,000 - 15,000
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	14,000 - 21,500
341	9,000 - 22,000
4884	17,000 - 22,000
తేజ	10,000 - 24,000
బడిగి	14,000 - 22,000
దేవనూరు డీలక్స్	12,000 - 20,500
తాలుకాయలు	7,000 -13,000

'కాపు సామాజిక వర్గ అభివృద్ధికి రాజధానిలో ఐదు ఎకరాలు కేటాయించాలి'

ప్రజాశక్తి-మంగళగిరి

తెలంగాణలో అక్కడి ప్రభుత్వం కేటాయించినట్టుగా ఆంధ్రప్రదేశ్ రాజధానిలోనూ 5 ఎకరాల స్థలాన్ని కాపు సామాజిక వర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని ఎపి కాపు అడ్వకేట్స్ అసోసియేషన్ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ మజ్జి సూరిబాబు విజ్ఞప్తి చేశారు. కాపు అడ్వకేట్స్ అసో సియేషన్ తరపున కాపు కార్పొరేషన్ సంస్థలో న్యాయ సలహాదారులుగా నర హరిశెట్టి శ్రీహరి నియమితులయ్యారు. శ్రీహరిని ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాపు,తూర్పు కాపు,మున్నూరు కాపు, బలిజ,ఒంటరి,తెల్లగ సామాజిక వర్గ అభివృద్ధికి, సంక్షేమానికి ఏ ప్రభుత్వం కృషి చేస్తుందో వారితో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. అన్ని కులాల్లో వెనుకబడిన వర్గాల వారి సంక్షేమం కోసం అసోసియేషన్ కృషి చేస్తుందని అన్నారు. కాపు కార్పొరేషన్ న్యాయ సలహాదారులు నరహరిశెట్టి శ్రీహరి, ఆంధ్రప్రదేశ్ కాపు న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ,సీనియర్ న్యాయవాది బడే రాఘవరావు రిటైర్డ్ ఎస్పి చక్రపాణి, హైకోర్టు న్యాయవాది బాలకృష్ణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 183/2021

ఆకుమల్ల అలియాస్ గొల్ల సుంకులయ్య ..వాది

వర్సస్

బింగి కాశయ్య .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

బింగి కాశయ్య తండ్రి వెంకటయ్య,
ఇప్పటం, SRరోడ్, 6వ బెటాలియన్ వెనుక వైపు (APSP), మంగళగిరి టౌన్, గుంటూరు జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 30-08-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-08-2023

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా మరియు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు ఒంగోలు

M.C NO : 15/2023

Between

పారెళ్ళ సెబిత ...... పిటిషనర్

మరియు

పారెళ్ళ నాగరాజు ....రెస్పాండెంట్

To

పారెళ్ళ నాగరాజు, తండ్రి సాంబశివరావు
నివాసము : డోర్ నెంబర్ 26-34-29/68, 10వ లైను, ఏ.టి అగ్రహారం, మున్సిపల్ వాటర్ పంపు పక్కన, గుంటూరు నగరం, గుంటూరు జిల్లా.

నోటీసు

పై నెంబర్ పిటిషన్ ను పిటిషనర్, రెస్పాండెంట్ పై భరణం కొరకు దాఖలు చేసి యున్నది. అంతట శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేర రెస్పాండెంట్ కు పిటిషన్ సమన్లు పంపినారు, వారు కారణముల చేత తీసుకొనందున శ్రీయుత కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా రెస్పాండెంట్ కు పిటిషన్ సమన్లు జారీ నిమిత్తం ఉత్తర్వులు జారీచేసితిరి. కావున పై తెలిపిన శ్రీయుత కోర్టు వారు ఎదుట తేది 29-08-2023 న ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
కే.వి నరసింహారావు
కె.వెంకటేశ్వర్లు
ఎస్.కోటేశ్వరరావు
అడ్వకేట్స్, గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టు ఎదురు ఒంగోలు.
ప్రకాశం జిల్లా

General Notice

IN THE COURT OF THE Hon'ble PRL.SENIOR CIVIL JUDGE::GUNTUR

S.O.P.No:61/2023

Between:
1)Smt.Nukala Anupama, W/o.late Lanka Venkata Balaji Babu,
2) Lanka Sai Poornima, D/o.late Lanka Venkata Balaji Babu,
3)Lanka Venkata Sivaprasanna Sai Rohith, S/o. late Lanka Venkata Balaji Babu, All are R/o.Door No:5-92-27,4 th line Devapuram, Guntur City ...Petitioners

And

The Stock Holding Corporation of India Pvt.Ltd, Guntur Rep.by its Manager ...Respondent

పై నెంబరు యస్.ఓ.పి.ని పిటీషనర్లు, లంకా వెంకట బాలాజీ బాబు గారు జీవించి ఉన్న కాలంలో కొనుగోలు చేసిన
1)Indian Railway Finance Corporation Ltd లో ISIN No: INE053F01010 గా 775షేర్లు,
2)NCL Industries Ltd లో ISIN No: INE731C01016 గా 100షేర్లు,
3) Power Finance Corporation Ltd లో ISIN No: INE134E07AF7 గా 80 షేర్లు,
4) The Karnataka Bank Ltd లో ISIN No: INE614B01018గా 100 షేర్లు తాలూకా మొత్తమును 1వ పిటీషనరు పేరుతో బదలీ చేయమని మరియు సదరు మొత్తములను 1వ పిటీషనరు పొందుటకు సక్సేసన్ సర్టిఫికేట్ కొరకు దాఖలు చేయగా శ్రీకోర్టు వారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ ది:16-08-2023కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉ.గం.10-30ని.లకు ఆక్షేపణలు ఉన్న వారు పైకోర్టువారి ఎదుట హాజరై వారికిగల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారము విచారించి తీర్మాణించబడును

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:16-08-2023

లంకా విజయకుమార్,
లంకా వంశీకృష్ణ,
పిటీషనర్లు తరపు న్యాయవాదులు,
రవీంద్ర నగర్, గుంటూరు,
సెల్: 90305 95227



పరీక్షలు చేస్తున్న వైద్యులు

160 మందికి హోమియో వైద్యసేవలు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని రచ్చబండ సెంటర్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని తహశీల్దార్ ఎన్.నాగమల్లేశ్వరావు శుక్రవారం ప్రారంభించారు. ప్రముఖ హోమియో వైద్య నిపుణులు, శ్రీవల్లి హోమియో కేర్ వైద్యశాల డాక్టర్ పి.వి.సునీల్‌కుమార్ 160 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులు హోమియో వైద్య విధానం ద్వారా నయమవుతాయని అన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.బుజ్జిబాబు, మండల అధ్యక్షులు సిహెచ్.సృజన, పి.సుబ్బారావు, పి.శివరామకృష్ణ, ఎన్.సుందరబాబు, షేక్ కరీమూన్, డాక్టర్ ప్రతిమ, జి.ప్రశాంత్‌రెడ్డి, గోపి, ఎం.భాస్కర్, ఎస్.మల్లికార్జున్, కె.స్వప్నకుమార్, విన్సెంట్ పాల్ పాల్గొన్నారు.



సచివాలయంలో తనిఖీలు చేస్తున్న ఎంపిడిఒ

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని ఒకటో నంబర్ సచివాలయాన్ని ఎంపిడిఒ పి.ఉమాదేవి శుక్రవారం తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. సచివాలయంలో ఇద్దేరే ఉండడంతో మిగతావారు ఎక్కడికి వెళ్లారని వివరణ అడిగారు. ఎంపిడిఒ వెంట ఉపసర్పంచ్ నిమ్మా విజయసాగర్‌బాబు ఉన్నారు.

ఆకతాయి చేష్టలతో కూలిన భారీ వృక్షం

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో వినుకొండ - కారంపూడి ప్రధాన రహదారిపై ఓ భారీ చెట్టు కూలింది. గ్రామానికి చెందిన ఓ ఆకతాయి గురువారం చెట్టు మొదలులో నిప్పు పెట్టడంతో శుక్రవారం ఉదయాన్నే రహదారిపై అడ్డంగా ఆ చెట్టు పడి రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ షేక్ మహమ్మద్ ఫిరోజ్ పరిశీలించి సిబ్బంది సాయంతో చెట్టును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. చెట్టుకు నిప్పు పెట్టిన ఆకతాయిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



బిజెపిని గద్దె దింపేందుకు ఐక్యమవ్వాలి

- కార్మిక సంఘాల నాయకుల పిలుపు
- 9న మహాధర్నా జయప్రదం కోసం ప్రచార జాతా ప్రారంభం



చిలకలూరిపేటలో ప్రచార జాతాను ప్రారంభించి మాట్లాడుతున్న నాయకులు



వినుకొండ, మాచర్ల ప్రచారంలో మాట్లాడుతున్న మారుతి వరప్రసాద్, రాంబాబు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

అన్ని వర్గాల ప్రజల హక్కులను హరిస్తూ నిరంకుశ విధానాలతో పాలిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. ఇందుకోసం కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఇతర రంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. దేశాన్ని కాపాడుకోవడానికి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 9న మహాధర్నాలకు కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పిలుపులో భాగంగా విజయవాడలో మహాధర్నాను నిర్వహించనున్నారు. దీని జయప్రదం కోసం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా రెండ్రోజుల జీపుజాతాను చిలకలూరిపేట పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జాతా వినుకొండ, మాచర్లలోనూ కొనసాగింది. చిలకలూరిపేటలో వి.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ బిజెపి విధానాలతో తీవ్ర అసంతృప్తికి గురవుతున్న ప్రజల్ని పక్కదారి పట్టించేందుకు మతతత్వాన్ని రెచ్చగొడుతున్నారని, మణిపూర్, హర్యానాలో అల్లర్లు ఆ కుట్రలో భాగాలేనని విమర్శించారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, ఇతర బలహీన వర్గాలపై నిత్యం దాడులు జరుగుతున్నారని, ఇదే క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రకృతి వనరులను అదాని, అంబానీ వంటి కార్పొరేట్లకు కేంద్రం దోచిపెడుతోందని దుయ్యబట్టారు. మణిపూర్‌లోని అటవీ సంపదను కొల్లగొట్టడానికి అక్కడ చిచ్చు రేగ్గొట్టారని అన్నారు. కార్మిక హక్కులను హరిస్తున్న ఈ ప్రభుత్వం కొనసాగితే కార్మికులు బానిసలవుతారని, వ్యవసాయం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లి దేశం ఆహార సంక్షోభానికి దారితీస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలోని అధికార వైసిపి అమలుకు పూనుకుందని, విద్యుత్ ఛార్జీలు, ఆస్తి, చెత్త పన్నుల భారాలు, విద్య, సహకార, రవాణా రంగాల్లో ప్రమాదకర మార్పులు అందులో భాగమని వివరించారు. మైనార్టీలు, ఇతర సామాజిక తరగతులపై సంఘ పరివారం చేస్తున్న దాడులపై వైసిపి, టిడిపి, జనసేనలు నోరు విప్పటం లేదన్నారు. ఎఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుండగా ప్రజల వేతనాలు మాత్రం తగ్గుతున్నాయని, పేదరికం, ఆకలి, నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద మొత్తం కొద్దిమంది బడా కార్పొరేట్ల వద్ద పోగుబడుతోందని చెప్పారు. బిజెపి ప్రభుత్వం కొనసాగితే అన్ని రంగాల ప్రజలూ ఆర్థికంగా దెబ్బతింటారని, జీవన పరిస్థితులే కష్టమవుతాయని అన్నారు.

వినుకొండలోని శివయ్యస్తూపం సెంటర్లో జాతా వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడారు. మోడీ పాలనలో కార్మికుల మేలు చేయకపోగా చట్టాలను నీరుగార్చేలా లేబర్ కోడ్‌లను తెచ్చారన్నారు. కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలను పెంచలేదని, సామాజిక భద్రత పథకాన్ని ప్రకటించలేదని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలును విస్మరించారని అన్నారు. ఓపీఎస్ పునరుద్ధరణ, కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచాలనే డిమాండ్లనూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రతిఏటా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు పాల్గొంటుంటే కనీసం జాతీయ కార్మిక సంఘాల నేతలను పిలిచి సమస్యలను వినటానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కమ్యూనిస్టుల కృషితో వచ్చిన ఉపాధి హామీ చట్టం కోట్లమంది కూలీలకు ఉపయోగపడుతుంటే దాన్నీ నీరుగార్చే కుట్రలు చేస్తున్నారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని తుంగలో తొక్కారన్నారు. మాచర్లలో చేపట్టిన ప్రచారం ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడారు. కార్యక్రమాల్లో వివిధ సంఘాల నాయకులు ఎన్.రామసుబ్బాయమ్మ, పి.వెంకటేశ్వర్లు, టి.బాబురావు, పి.రామారావు, సిహెచ్.నిర్మల, కె.సాంబయ్య, లూథర్, ఎస్.బాబు, అనందకుమార్, యోగయ్య, శరబయ్య, సైదా, బాబు, బి.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, డి.వరహాలు, ఆర్.వందనం, పి.మార్కు డి.సాంబయ్య, మల్లికార్జున కె.కోటేశ్వరరావు, చిన్నజానుసైదా, ఫిరోజ్, ఎ.ఆంజనేయులు, సైదా, నాసర్‌బి, తిరుమల లక్ష్మి, బి.మహేష్, ఎం.బాబురావు, ఎస్ఎమ్‌డి బాషా, కె.రమణ, విల్సన్ పాల్గొన్నారు.

నెలల తరబడి జీతాలివ్వలేదు..

పల్నాడు డిఆర్‌ఒ, డిపిఒకు పంచాయతీ కార్మికుల వినతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తమకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, జీవో 132 ప్రకారం పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని పంచాయతీ కార్మికులు కోరారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిలార్ మసూద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని పంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులకు 6 నెలల నుండి 18 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇచ్చేదే అరకొర జీతాలని, వాటినీ సమయానికి ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. జిఒ 680 ప్రకారం ప్రతి స్వచ్ఛభారత్ కార్మికుడికి రూ.10 వేల వేతనాన్ని ఇవ్వాలన్నారు. 2015లో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం టెండర్ పద్ధతి లేకుండా కొనసాగించాలని టెండర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు కె.కోటయ్య, వి.శ్రీనివాసరావు, జి.అబ్రహం, ఎ.నరసమ్మ, ఆర్.మేరీ, ఆర్.నరసింహ, ఆర్.రత్నకుమారి, ఆర్.కమలమ్మ, ఆర్.ప్రమీల పాల్గొన్నారు.



డిఆర్‌ఒ, డిపిఒకు వినతిపత్రాలు ఇస్తున్న కార్మికులు



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

తరగతి గదుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం నందిగామ జెడ్‌పి పాఠశాలలో నాడు - నేడు రెండో దశ కింద మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఫ్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి అమూల్య డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, నాయకులు శుక్రవారం ఉపవిద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ ఇటీవల జెడ్‌పి పాఠశాలలో నాల్గవ తరగతి విద్యార్థి పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. మురుగు దొడ్లు శుభ్రపరచాలని, మైదానంలో గడ్డిని తొలగించాలని డిమాండ్ చేశారు. 450 మంది విద్యార్థులకు 16 మంది మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకాష్, డివైఎఫ్ఐ నాయకులు రాజ్‌కుమార్, సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
శనివారం 5 ఆగస్టు 2023

7, 8 తేదీల్లో కలెక్టరేట్ వద్ద వీఆర్ఏల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె.నాగుల్ మీరా కోరారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మార్వో పి.నగేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటంలో భాగంగా ఆగస్టు 7, 8 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షలో ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే విఆర్ఎలకు కనీస వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టి నాలుగేళ్ళు దాటినా ఇంత వరకూ అమలు చేయలేదన్నారు. టీఏతో కూడిన వేతనాలు ఇవ్వాలన్నారు. నామినీగా పనిచేస్తున్న వారిని విఆర్ఏగా గుర్తించాలన్నారు.అర్హులైన వారందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అమలు చేయాలన్నారు. అంతేకాక 65 ఏళ్ల దాటిన, చనిపోయిన విఆర్ఎ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే పూర్తిచేయాలన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తామని ఆయన అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జి.నాగేశ్వరరావు, ఎస్.కె జానీబేగం, కె.లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తెనాలి రూరల్ : విఆర్ఎల సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వీడి వాటిని



గుంటూరు తూర్పు తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న విఆర్ఎలు

పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం గుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురగంటి సంగయ్య డిమాండ్ చేశారు. కొల్లిపర మండల తహశీల్దార్‌కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం ఆయన అందజేశారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి మండల తాసిల్దార్ మర్రెడ్డి నాగిరెడ్డి ని శుక్రవారం సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు వేముల దుర్గారావు, వీఆర్ఏల(సిఐటియు) సంఘం నాయకులు వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని తాడేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. వీఆర్ఏల సంఘం పిలుపుమేరకు ఆగస్టు 7, 8 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షలు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. తాసిల్దార్ ని కలిసిన వారిలో వీఆర్ఏల సంఘం నాయకులు థామస్, ఎస్ కే సుభాని, వెంకట్రావు, బాజీ తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి చేబ్రోలు : వీఆర్ఏల సమస్యలు పరిషారం



తాడేపల్లి తహశీల్దార్‌కు వినతి



చేబ్రోలులో

కసం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహి స్తున్నామని తెలియ జేస్తూ విఆర్ఎ సంఘం నాయకులు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విఆర్ఎ మండల గౌరవ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు, నాయకులు పి సతీష్, పి.ఆనంద్, జె చంద్రమౌళి, భాగ్యలక్ష్మి, టి.పద్మ ఉన్నారు.



కొల్లిపరలో వినతి



రైతులతో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్ తదితరులు

7న ఉండవల్లి గుహల వద్ద రైతు సదస్సు

జయప్రదం చేయాలని నాయకుల ప్రచారం

కొండవీటి వాగులో తూటుకాడ, గుర్రపుడెక్క తొలగించాలని డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కొండవీటి వాగు తూటికాడ తొలగించాలని కోరుతూ 7వ తేదీ ఉండవల్లి అనంత పద్మనాభస్వామి గుహల వద్ద జరిగే సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని నిడమర్రు, కురగల్లు, బేతపూడి, నీరుకొండ, ఎర్రబాలెం గ్రామాల్లో శుక్రవారం రైతులను కలిసి సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశాలు నిర్వహించారు. కొండవీటి వాగులో తూటు కాడ, గుర్రపు డెక్క, అక్కడక్కడ వేసిన మేటల వలన నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి లోతట్టు ప్రాంతాలు, వ్యవసాయ భూములు, రోడ్లు వరద ముంపుకు గురవుతున్నాయని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. నీరు నిల్వ ఉండడం వలన రంగు మారి దుర్వాసన వస్తుందని దోమలు పెరిగి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఈ క్రమంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. తూటికాడ, గుర్రపు డెక్క, మేట మేరకలను తొలగించి కొండవీటి వాగు ముంపు ప్రాంత రైతాంగాన్ని ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగే సదస్సును జయప్రదం చేయాలని రైతులంతా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ ఎర్ర పీరు, రాజధాని రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వర రెడ్డి, గైరుబోయిన నాగేశ్వరరావు, ఎం. భాగ్యరాజు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-తాడేపల్లి

గత మూడు నెలలుగా మణిపూర్‌లో జాతుల మధ్య రగులుతున్న మంటల పాపం బిజెపిదేనని సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరావు విమర్శించారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి ముగ్గురోడ్డులోని బాప్టిస్టు చర్చి నుంచి ఒకటో వార్డు ఆర్‌సిఎం చర్చి వరకు క్రైస్తవ సంఘాలు, సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ సంఘటనలకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు. కిలోమీటరు దూరం సాగిన ఈ ప్రదర్శన పట్టణ ప్రజలను ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మతం పేరుతో మంటలు రాజేసి బిజెపి చలిగాసుకుంటుందని ఎద్దేవా చేశారు. విదేశీ పర్యటనలకు తీరిక ఉన్న ప్రధానికి రావణకాష్టంలా తగలబడుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి తీరిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా హోం మంత్రి చూస్తున్న సున్నితమైన ఈశాన్య రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ తక్షణమే ప్రధానమంత్రి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వైసిపి, టిడిపి, అన్యాయాన్ని ప్రశ్నిస్తానన్న పవన్‌కల్యాణ్ మణిపూర్ సంఘటనలపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం, అత్యాచారాలు చేయడం, వంటి సంఘటనలు సిగ్గుచేటన్నారు. వెంటనే అక్కడ శాంతి భద్రతలను అదుపు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు



తాడేపల్లిలో ర్యాలీ

దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, గాదె సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, పి.గిరిజ, డి.విజయబాబు, ఎన్.దుర్గారావు, డి.యోహాన్, బి.గోపాల్‌రెడ్డి, పాస్టర్లు కెకె రవికుమార్, జోసఫ్, ప్రేమ్‌కుమార్, నాగరాజు, ఆర్.జడ్సన్, కె.ఉదయరాజు, బి.భాస్కర్, దర్శనపు సామ్యేలు, బుర్రా సంసోన్, జి.సుధాకర్, కె.యోహాన్, ఐజాక్, రూబెన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి : మణిపూర్ రాష్ట్రంలో గిరిజన క్రైస్తవులు మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా హింసకు కారణమైన వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ముస్లిం ధార్మిక సంఘాలు జేఏసీ అంజుమన్ ఈ హిమాయతుల్ ఇస్లాం, వామపక్షాలు మరియు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్టాండ్ వద్ద గల జామియా మసీదు వద్ద నుండి కొత్త బస్టాండ్ వద్ద మానవహారంగా నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించి మంగళగిరి తాసిల్దార్ జి వి రాంప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.



కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న కార్మికులు

7న కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల ఆందోళన

కమిషనర్‌కు కార్మికుల వినతి

ప్రజాశక్తి-తెనాలి : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 7న కలక్టరేట్ వద్ద ఆందోళనకు ఏపి మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. యూనియర్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కలక్టరేట్ వద్ద ఆందోళనకు హాజరౌతున్నామని, ఆరోజు విధులకు హాజరు కాలేమంటూ మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావుకు శుక్రవారం కార్మికులు వినతిపత్రం అందించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలని, కార్మికుల కుంటుబాలకు సంక్షేమ పథకాలు అందించాలని, క్లీన్ ఆంధ్రప్రదేశ్ కింద పనిచేస్తున్న ఆటో డ్రైవర్లకు రూ.18.500 వేతనం చెల్లించాలని, తెనాలిలో ఇఎస్ఐ డిస్పెన్సరి ఏర్పాటు చేసి, శాశ్వత ప్రాతిపదికన వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్లపై రాష్ట్ర నాయకత్వం పిలుపు నిచ్చిన ఆందోళనలో కార్మికులు అధికసంఖ్యల పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎం.పద్మావతి, టి.మేరిబాబు, డి.సురేష్, పి.జయలక్ష్మి, నాగరాజు పాల్గొన్నారు.

కళాభూషణ్ వేదయ్యకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - గుంటూరు : కళా భూషణ్ బిళ్ళా వేదయ్య (88) మృతికి సిపియం జిల్లా కమిటీ సంతాపం తెలిపిందని జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. కొరిటపాడులోని ఆయన గృహంలో భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు, శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు మాట్లాడుతూ వేదయ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయ కులుగా దీర్ఘకాలం పనిచేశారని, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా నిజాయితీతో పని చేశారన్నారు. ప్రధానంగా జాషువా సాహిత్యాన్ని అధ్యయనం చేయడం, ఆసాహిత్యంతోని గొప్పతనాన్ని ప్రజలకు వివరించడమే కాక, ఇటీవల కాలంలో షుమారు ఐదు గ్రంధాలు వ్రాసి వాటి ఆవిష్కరణ కోసం ప్రయత్నించారన్నారు. వారు వ్రాసిన గ్రంధాలలో కొన్ని " విశ్వ విజేత జాషువా", "ఉజ్వల భారతం" తదితర గ్రంథాలు ముఖ్య మైనవని చెప్పారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షుని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ జిల్లా కన్వీనర్‌గా వుంటూ, దళితుల సమస్యలపై కృషి చేశారని చెప్పారు. ఆయన మృతి వారికి కుటుంబానికి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని చెప్పారు. నివాళు లర్పించిన వారిలో సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, జిల్లా నాయకులు ఈమని అప్పారావు, ఎన్.భావ న్నారాయణ, కాకుమాను నాగేశ్వరరావు, బి.ముత్యాలరావు, ఎస్.కె. ఖాశిం షహీద్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.వేదయ్యకు బార్య అనసూయ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శనివారం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.



బి వేదయ్య (ఫైల్‌ఫొటో)

మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

మెట్రో నగరాలకు ధీటుగా గుంటూరులో అభివద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 22వ డివిజన్‌లో రూ.67.32 లక్షలతో, 34వ డివిజన్‌లో గుంటూరు నగరంలో రూ.30 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని వైజాగ్, విజయవాడ లాంటి నగరాలకు ధీటుగా అభివద్ధి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం నగరంలో సుమారు రూ.200 కోట్లతో అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శంకుస్థాపన చేసిన పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశ్చిమ నియోజక వర్గంలో రూ.120కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు గేదెల నాగారంగమణి రమేష్, బూసి రాజలత, సాదు ఉమామహేశ్వరి రాజేష్, అందుగుల సంతోష్, నిమ్మల వెంకట రమణ, ఇంచార్జ్ యస్.ఈ సుందర రామిరెడ్డి పాల్గొన్నారు.

అమృత్ భారత్ రైల్వే స్టేషన్స్ స్కీమ్‌లో తెనాలి స్టేషన్‌కు స్థానం

ప్రజాశక్తి-తెనాలి

అమృత భారత్ రైల్వే స్టేషన్స్ స్కీమ్‌లో తెనాలి రైల్వే స్టేషన్‌కు స్థానం దక్కింది. దక్షణమధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో తొలి విడతలో 11 రైల్వే స్టేషన్లను అమృత భారత్ రైల్వే స్టేషన్లుగా గుర్తించింది. డిఆర్ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ శుక్రవారం నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో వివరాలను వ్లెడించినట్లు తెనాలి రైల్వే సూపరింటెండెంట్ తెలిపారు. తెనాలి, అనకాపల్లి, భీమవరం టౌన్, ఏలూరు, కాకినాడ టౌన్ జంక్షన్, నరసాపూర్, నిడదవోలు జంక్షన్, ఒంగోలు, సింగరాయకొండ, తాడేపల్లి గూడెం, తుని తొలి దశలో ఉన్నాయన్నారు.. వీటిలో దాదాపు రూ.273 కోట్లతో ఆధునిక హంగులు చేపట్టనున్నామని, ప్రధానంగా ఎస్కలేటర్స్, లిఫ్ట్స్, అదనపు ప్లాట్‌ఫారాలు, ఫ్లైఓవర్ బ్రిడ్జెజ్, మోడ్యులర్ టాయిలెట్స్, వెయిటింగ్ హాల్స్ వంటి సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. ఈమేరకు ముందుగానే మెయిల్ ద్వారా విజయవాడ డివిజన్ పరిధిలో ఎంపిక చేసిన స్టేషన్లలో అవసరమైన సౌకర్యాలపై పబ్లిక్ ఒపీనియన్ సేకరించామన్నారు. రైల్వే స్టేషన్లలో సమస్యలు, అదనపు సౌకర్యాలపై ప్రజలు బాగా స్పందించారన్నారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్స్ స్కీమ్‌లో దేశవ్యాప్తంగా 508 స్టేషన్ల ఎంపిక జరిగిందని, వాటికి సంబంధించి ఈనెల 6న ప్రధాని నరేంద్రమోది శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. సమావేశంలో ఏడిఆర్ఎం(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) డి.శ్రీనివాసరావు, ఏడిఆర్ఎం(ఆపరేషన్స్)ఎం.శ్రీకాంత్, సీనియర్ డిసిఎం ఆర్,రాంబాబు, సీనియర్ డిఈఎన్ ఎస్.వరుణ్‌బాబు,సిపిఎం సిహెచ్‌పిఆర్ విఠల్, సీనియర్ డిఓఎం డి.నరేంద్రవర్మ, సీనియర్ డిఎస్‌సి వల్లేశ్వర్ బి.తోకల, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో కాలు పెట్టలేము!

- పాకాలపాడు, మారుతీనగర్, ధూళిపాళ్ల సమీపంలో ఇళ్లు
- మౌలిక సదుపాయాలు కరువు


ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సత్తెనపల్లి మండలంలోని జగనన్న కాలనీల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో అసౌ కర్యానికి గురవుతున్నారు. రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు ఇసుక,కంకర,ఇటుకలు తోలుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మధ్యలో వరలు, ట్యాంకులు ఏర్పాటు చేశారు. అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా ఇలా చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు నీటి కోసం ట్యాంకులు నిం పేందుకు మోటార్లు ఏర్పాటు చేశారు. మోటార్లు కాలిపోవడంతో ట్యాంకులు అలంకార ప్రాయంగా





మారాయి. నీళ్ళ కోసం లబ్ధిదారులే బోర్లు వేసుకుంటున్న పరిస్థితి. సత్తెనపల్లి పట్టణ ప్రజలకు మండలంలోని పాకాలపాడు, మారుతీనగర్, ధూళిపాళ్ల సమీపంలో ఇళ్ళ స్థలాలు కేటాయించారు. ఒక్కొక్క కాలనీలో సుమారు 600 నుండి వెయ్యి మంది లబ్ధిదారులకు స్థలాలు కేటాయించారు. రోడ్లు, తాగునీరు, సాగునీరు సౌకర్యం మురుగు నీటి కాల్వలు ఏర్పాటు చేయకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ అధికారులను కోరుతున్నారు.



జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అనారోగ్య,ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న ముగ్గురికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పురుషోత్తమపట్నం వాసి షేక్ రహమాన్‌కు, యడ్లపాడు మండలం బదిగ రోశయ్య కుమారుడు రామాంజనేయులుకు, ఏలూరు గ్రామ వాసి లేవి కుమార్తె వివాహం నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వై ఎస్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి, బుజ్జి, రమేష్ పాల్గొన్నారు.



శ్రీనివాసరావును సత్కరిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

దివ్వెల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు 49 వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పివిఎస్ కళ్యాణ మంటపం లో టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును కన్నా సత్కరించారు. పార్టీకి విశిష్ట సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, లీగల్ సెల్ అధ్యక్షులు ఎం. వెంకట చలపతిరావు, సీనియర్ న్యాయవాదులు ఎ.జయరాం,పూజల చిన వెంకట కోటయ్య, పి.రాజు, యువ న్యాయవాది టి.హరనాథ్ పాల్గొన్నారు.

ఎంపీడీవో ఉమాదేవికి సన్మానం

ప్రజాశక్తి-అమరావతి



అమరావతి గ్రామ పంచాయతి కార్యాలయంలో శుక్రవారం అమరావతి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పి.ఉమాదేవిని రాష్ట్ర వైసిపి సీనియర్ నాయకులు నిమ్మా విజయసాగర్ బాబు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయసాగర్ బాబు మాట్లాడుతూ అమరావతి మండల అభివృద్ధికి ఉమాదేవి లాంటి అధికారిణి రావడం అదృష్టంగా భావిస్తునామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరి ష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ట్యూషన్

టీచర్ల దరఖాస్తులకు ఆహ్వానం

జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గహాలలో ఉంటూ 10 తరగతి చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు ట్యూషన్ చెప్పేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్యూషన్ చెప్పే టీచర్లు, అభ్యర్థులకు నెలకు రూ.15 వేలు గౌరవ వేతనం వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఇంగ్లీష్, సైన్సు, ఫిజిక్స్, మ్యాథ్స్ క్లాసులకు సంబంధించి 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ట్యూషన్ చెప్పాల్సి ఉంటుందన్నారు. వివరాల కోసం నరసరావుపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు.



పగిలిన సైడ్ కాలువకు మరమ్మతులెప్పుడో?

ప్రజాశక్తి-నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని ఆర్‌ఎంపి హుస్సేన్ వైద్యశాల నుండి శివాపురం వెళ్లే రహదారి మొదట్లో సైడ్ కాలువ భారీ స్థాయిలో పగిలిపోయింది. దీంతో వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందులు తప్పట్లేదు. పంచాయతీ శాఖ, అద్దంకి -నార్కెట్‌పల్లి హైవే అధికారులు పట్టించుకోవడం లేదు. హైవే అధికారులు గత పదిహేను రోజుల క్రితం గ్రామంలోని సైడ్ కెనాల్ మరమ్మతులు నిర్వహించారు. ఆ రహదారి గుండా పంచాయతి అధికారులు, మండల స్థాయి అధికారులు రాకపోకలు సాగిస్తున్నారే తప్ప ఉన్న సమస్య గురించి పట్టించుకోవడం లేదు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే హైవే అథారిటీ వాళ్ళతో మాట్లాడి గుంత పూడ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు.

సర్వే ప్రక్రియ సమర్థ వంతంగా పూర్తి చేయాలి

నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ (ట్రైనీ కలెక్టర్) కల్ప శ్రీ ఆదేశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని సంక్షిప్త ఓటర్ల జాబితా తయారీ కోసం చేపట్టిన సర్వే ప్రక్రియను సమర్థ వంతంగా పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ (ట్రైనీ కలెక్టర్) కల్ప శ్రీ (ఐఎఎస్) అధికారులను ఆదేశించారు. నరసరావుపేట మున్సిపల్ పరిధిలో చేస్తున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 సంక్షిప్త ఓటర్ల జాబితా తయారీ కోసం చేపట్టిన సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసే విధానం పై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వే ప్రక్రియ కొనసాగుతున్న తీరును ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ అడిగి తెలుసుకుని, ఎటువంటి తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఎన్నికల నిర్వహణ అధికారులకు వెంటనే తెలియజేసి, సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. సర్వే కార్యక్రమంలో రాజకీయ పార్టీల పోలింగ్ బూత్ ఏజెంట్లను భాగస్వామ్యం చేసి ఎటువంటి అనుమానాలు తలెత్తిన నివత్తి చేయాలన్నారు. ఓటర్ల సర్వే ప్రక్రియ జాబితా తయారీలో మార్పులు, చేర్పులు, ఇంటి నంబర్లు, చనిపోయిన వారి పేర్లు తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, పోలింగ్ బూతుల వారీగా ఓటర్ల పేర్లు నమోదు తదితర అంశాలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్దిష్ట కాలపరిమితి లోపు ఎన్నికల జాబితా యాప్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో నరసరావుపేట మున్సిపల్ శాఖ అధికారులు, పోలింగ్ బూత్ అధికారులు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనపై దాడి దుర్మార్గం

ప్రజాశక్తి - వినుకొండ

పులివెందుల నియోజకవర్గం పుంగనూరులో టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనపై వైసీపీ గుండాలు దాడి అమానుషమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని, జెడ్ ప్లస్ కేటగిరి ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు పర్యటనపై వైసిపి గుండాలు దాడి చేస్తుంటే భద్రత కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని విమర్శించారు. పోస్టింగుల కోసం పోలీసులు శాంతి,భద్రతలను సర్వనాశనం చేస్తూ సీఎంకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. లోకేష్ యువగళం పాదయాత్రకు, చంద్రబాబు పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్న అక్కసుతో వైసిపి దుర్మార్గాలకు,దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. టిడిపి బ్యానర్లు తొలగించి వైసిపి దాడులు చేస్తే భద్రత కల్పించాల్సిన పోలీసులు పూర్తి వైఫల్యం చెందారన్నారు. పోలీసులకు భద్రత కల్పించడం చేతకాదని చెబితే తమ ప్రాణాలను తామే కాపాడుకుంటామని, దాడికి ప్రతిదాడే శరణ్యమని అన్నారు. నేడు పుంగనూరులో జరిగిన విధంగానే వినుకొండలో ఎమ్మెల్యే టిడిపి కార్యకర్తలపై దాడి చేయించి తీవ్రంగా గాయపరిచారని ఇటువంటి రౌడీ మూకాలకు తగిన విధంగా వైసిపి అల్లరిమూకల అరాచక విధానాలను అరికట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలకు రక్షణ కల్పించాలని ,చేతకాకపోతే డిజిపి ప్రకటించాలని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు



రోడ్డుపైనే లోడింగ్

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని తూబాడు సమీపంలోని అడ్డరోడ్డు వద్ద సుబాబులు కర్రను లారీలో లోడు చేస్తుండటంతో అలుగా తిరిగే వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. నడిరోడ్డుపైనే లారీలో లోడ్ చేస్తున్నారు. ఆ మార్గంలో వాహనాలు రద్దీ ఉంటుంది. వాహనచోదకులకు, ప్రయా ణికులకు ఇబ్బందికరంగా మారింది. పక్కన పొలంలో ఖాళీ ఉన్నప్పటికీ రోడ్డుపైనే లోడ్ చేసుకోవడం ఏంటని కొందరు ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఈ రోడ్డుపై చాలా ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతోనే లోడ్ చేస్తున్నారని వాహనదారులు విమ ర్శిస్తున్నారు. పగలూరాత్రి తేడా లేకుండా వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టి కర్ర లోడ్ చేస్తుండటంతో వచ్చి పోయే వాహనాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రాత్రి సమయాల్లో కర్ర కనిపించకుండా ఉండటంతో వాహనాలు కర్ర పైకి దూసుకుని వెళ్లి ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



తహశీల్దార్ కార్యాలయం అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - చేబ్రోలు

తహశీల్దార్ కార్యాలయం అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్, ఎమ్మెల్సి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొని శంకుస్థాపన చేశారు. కారక్రమంలో తహశీల్దార్ కార్యాలయ అదనపు గదుల నిర్మాణ దాతలు పి.సత్యనారాయణను ఎమ్మెల్సి, ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మండల ప్రజలు తహశీల్దార్ కార్యాలయం సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిబ్బంది వసతి సౌకర్యార్యార్థం అదనపు గదుల నిర్మాణం కోసం తహశీల్దార్ మంచి ప్రయత్నం చేశారని అన్నారు. తహశీల్దార్ కార్యా లయం సిబ్బంది అందరూ సమన్వంతో కలసి సమర్థవంతంగా రైతులు ప్రజ లకు ఉపయోగార్థం పనిచేయాలని సూచించారు. తహశీల్దార్ మాట్లాడుతూ కార్యాలయం సిబ్బంది విధుల నిర్వహణకు తగిన వసతి గదులు లేకపోవడంతో ఇబ్బందిగా ఉన్న పరిస్థితులలో అదనపు గదుల నిర్మాణం కోసం అడిగిన వెంటనే దాత పరిమి సత్యనారాయణ ,పద్మా వాసిని అదనపు గదుల పూర్తి నిర్మాణం ఖర్చులు ఇస్తామని అంగీకరించడం సంతోషదాయకమని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.బాబురావు, చేబ్రోలు వైద్యాధికారి అబ్రహం లింకన్, చేబ్రోలు సర్పంచ్ పి.వినితా రాణి, పంచాయతి కార్యదర్శి శ్రీనివాసరావు,ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎస్ఆర్ఎంలో దౌత్య, విద్యావేత్తల సమావేశం



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు, దౌత్య, విద్యావేత్తల ప్రత్యేక సమావేశం జరుగనుంది. యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ విభాగం ఈ సమావేశ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. 13 దేశాల నుంచి రాయబారులు, విద్యా నిపుణులు సమావేశానికి హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా, రాష్ట్ర సమాచార కమిషనర్ పి.శామ్యూల్ జొనాథన్ గౌరవ అతిథిగా కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య- అవకాశాలు, విద్యా సంబంధ అభివద్ధిపై ప్రత్యేక చర్చాగోష్ఠి నిర్వహించనున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోక్కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారనీ, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పేరున్న విద్యా నిపుణులు కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్వేత పేర్కొన్నారు.

బయటపడ్డ బంగారు, రాగి నాణేలు

- పెద్ద కోనేరు అడుగు భాగం పూడికతీత పనులు
- నాణేలను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సి

ప్రజాశక్తి - మంగళగిరి

నగరంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన చారిత్రాత్మక కళ్యాణ పుష్కరిణి (పెద కోనేరు) పునర్వైభవం తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావులు పేర్కొన్నారు. కోనేరు అభివృద్ధి పనుల్లో భాగంగా అడుగు భాగం పూడికతీత పనుల్లో 1870-1890 మధ్య కాలం నాటి కి చెందిన బంగారు, రాగి నాణేలతో పాటు స్వామి వారి పూజా సామాగ్రి బయటపడ్డాయి. ఈ సందర్భంగా వాటిని శుక్రవారం ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ బంగారు, రాగి నాణేలతో పాటు పూజా సామాగ్రిని తహశీల్దార్‌కు అప్పగించినట్లు చెప్పారు. కళ్యాణ పుష్కరిణి (పెద కోనేరు) పనులు గత ఏడాది డిసెంబర్ నుంచి ప్రారంభించడం జరిగిందని, తొలినాళ్లలో మురికి నీటితో నిండిపోయి ఉన్న కోనేరును శుభ్ర పర్చడం జరిగినట్లు చెప్పారు. సుమారు 150 రెండు అడుగుల లోతు వరకు కోనేటిలో పూడిక తీసినట్లు చెప్పారు.

అడుగుభాగం నుంచి పై వరకు మెట్లు నిర్మాణం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లో దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కోనేరు దిగువ భాగం నుంచి పునరుద్ధరించేందుకు తగు కార్యా చరణ ప్రణాళికలు రూపొందించనున్నట్లు చెప్పారు. రానున్న మరో నాలుగు ఐదు నెలల్లో పూర్తి స్థాయిలో కళ్యాణ పుష్కరిణి పునరుద్ధరణ పనులు పూర్తి చేసి అందు బాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. నగరంలో బాలాంబ సత్రాన్ని పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టి డిసెంబరు చివరి నాటికి భక్తులకు అన్నదాన కార్యక్రమం తిరిగి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రెవెన్యూ చట్ట ప్రకారం అతి త్వరలోనే బాలాంబ సత్రం స్థలం ప్రభుత్వానికి అధీనం అయిన తర్వాత ఎండోమెంట్ శాఖకు బదలాయింపు చేసుకుని సత్రాన్ని నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవీ రామ్ ప్రసాద్, పట్టణ సీఐ బి. అంకమ్మ రావు, దేవస్థాన ఈఓ ఎ.రామకోటిరెడ్డి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఎం.మల్లేశ్వరరావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎండి ఫిరోజ్, నాయకులు ఎ.రాజేష్, ఎస్. బాలాజీ గుప్తా, బి. నర్సయ్య, బి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.



బంగారు, రాగి నాణేలతో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సి హనుమంతరావు. తదితరులు

విద్యా వనరుల కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి మండల విద్యా వనరుల కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తాడేపల్లి మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

అదేవిధంగా తాత్కా లికంగా తాడేపల్లి మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వెనుక ఉన్న మండల పరిషత్ సమావేశ మంది రంలో పార్టిషన్ చేసి, తాడేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయం నిర్వహణకు అందించాల్సిందిగా కార్పొరేషన్ అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు.

19న బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ వర్క్ షాప్

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 19న విటజెఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ వర్క్ షాప్ జరుగుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంగళగిరి బ్రాంచ్ చైర్మన్ ఐ.అనిల్ చక్రవర్తి తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోజరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు వర్క్‌షాప్ జరుగు తుందని, ప్రాణాపాయ స్థితిలోనున్న వ్యక్తులకు అత్య వసర సమయాలలోనూ చేయాల్సిన ప్రాథమిక చికిత్సపై ప్రముఖ డాక్టర్లు, రిసోర్స్ పర్సన్స్ ఆచరణాత్మకమైన శిక్షణ ఇస్తారని చెప్పారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు , సేవా స్ఫూర్తి గల యువకులు పాల్గొని శిక్షణ పొందవచ్చని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి -మంగళగిరి ప్రెసిడెంట్, తహశీల్దార్ జి. వి. రామప్రసాద్ ఈ వర్క్ షాప్ పోస్టర్లను విడుదల చేశారు. బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ వర్క్ షాప్ లో అందరూ పోల్గొని అత్యవసర సమయాలలో సాటివారికి ప్రాథమిక చికిత్స అందచేయచ్చునని అనిల్ చక్రవర్తి తెలిపారు. 9492085544 కు ఫోన్ చేయడం లేదా ircs.mgl@gmail.com కు ఇ-మెయిల్ చేయడం లేదా వివిధ కళాశాలల ప్రాంగణాలలో ఏర్పాటు చేసిన పోస్టర్లలోని క్యూఆర్‌ని స్కాన్ చేయడం ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంగళగిరి సబ్ బ్రాంచ్ ఇసి సభ్యులు జి.శ్రీనివాస్ రావు, సంధాని పాల్గొన్నారు.

ఆధునిక గణిత పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో రెండు రోజుల అంతర్జాతీయ కార్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఆధునిక గణిత పద్ధతులు, వాటిని ఉపయోగించే విధానాలపైన గణిత విభాగం వారు రెండు రోజుల అంతర్జాతీయ కార్యశాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యశాలకు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖా వారు ఆర్థిక సహకారం అందిచగా, పశ్చిమబెంగాల్ లోని ఎన్ఐటి నుండి ప్రొఫె సర్ అనితా పాల్, గౌహతిలోని ఐఐటి నుండి ప్రొఫెసర్ నటేషన్ శ్రీనివాసన్, ఉత్తరప్రదేశ్ కు చెందిన అలహా బాదులోని మోతీలాల్ నెహ్రూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ప్రొఫెసర్ పంకజ్ శ్రీవాత్సవలు ముఖ్యఅతిథులుగా హాజరవగా శ్రీలంకలోని కొలంబో యూనివర్శిటీ నుండి డాక్టర్ ఎస్ఎస్ఎన్.పెరేరా ఆన్ లైన్ ద్వారా విద్యార్థులతో మాట్లాడారు. కెఎల్ యు ప్రో ఛాన్సలర్ డాక్టర్ కెఎస్. జగన్నాథరావు జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అనితా పాల్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఆహార పదార్థాల కొరత తను అధిగ మించేందుకుగాను టమాట వంటి కూరగాయలు, ఆహార పదార్థాలను అధికంగా లభించిన సమయంలో నిల్వ చేసి అవసరమైన కాలంలో ప్రజలకు సరఫరా చేయడం ద్వారా లాభాలను పొందేందుకు అవసరమైన గణిత పద్ధతులను తాను రూపొందించి పరిశోధనా పత్రాల ద్వారా విశదీకరించారు. కొలంబొ యూనివర్శిటీకి చెందిన ఆచార్యులు డాక్టర్ పెరేరా మాట్లాడుతూ సంక్రమిత అంటు వ్యాధులు, వాటి నిర్మూలన కోసం తీసుకోవాల్సిన గణిత విధానాలను తన అధ్యయన పత్రం ద్వారా వివరించారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన అలహాబాదులోని మోతీలాల్ నెహ్రూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డాక్టర్ పంకజ్ శ్రీవాత్సవ తన పరిశోధనాపత్రం సమర్పించారు.



అంతర్జాతీయ కార్యశాలను ప్రారంభిస్తున్న కెఎల్ యు ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, ఎఫ్ఐడి కో ఆర్డినేటర్ డాక్టర్ శిగంగప్రసాద్ తదితరులు



ఆర్బీకేల్లో అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి-తెనాలి

మండల పరిధిలోని సంగంజాగర్లమూడి, అంగలకుదురు ఆర్బీకేల్లో శుక్రవారం వ్యవసాయ మండలి సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.ఉషారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ శాఖాధికారుల సూచనల మేరకే ఎరువులను ఉపయోగిం చాలని, ఆర్బీకేల్లో లభ్యమౌతున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెద పద్ధతిలో వరి సాగుపై ఏవో జి. ప్రేమ్ సాగర్ రైతులతో మాట్లాడారు. రైతుల సందేహాల మేరకు ఎరువుల యాజమాన్య పద్ధ తులను వివరించారు. కార్యక్రమంలో విఏఏలు కుమారి, సాయి, దీపిక, ప్రజ్ఞాన్ బాబు, రైతులు పాల్గొన్నారు.

'పార్టీలో గుర్తింపు లేదు.. అందుకే రాజీనామా'

ప్రజాశక్తి-మంగళగిరి

గత తొమ్మిదేళ్లుగా వైసిపిలో పని చేస్తూ ఆ పార్టీ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గెలుపునకు ఎంతగానో కృషి చేశానని, అయినప్పటికీ పార్టీలో తనకు గుర్తింపు లేదని వైసిపి సీనియర్ కార్యకర్త వర్రే మహేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేశానని, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికు లేఖ అందజేశానని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ సమాచారం కూడా ఇవ్వలేదని, టిటిడి లెటర్ అడిగినా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తాను రాజీనామా చేసినట్లు చెప్పారు.



మంచి ఉపాధ్యాయులు రాయల సుబ్బారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు సాటి ఉపాధ్యాయులు పట్టణ ప్రజల అందరి చేత మంచి ఉపాధ్యాయులుగా రాయల సుబ్బారావు మన్ననలు పొందారని పలువురు వక్తలు కొనియాడారు. తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై చేబ్రోలు ఎంఇఒగా ఉద్యోగోన్నతిపై వెళ్లిన రాయల సుబ్బారావు అభినందన సభ శుక్రవారం స్థానిక హైస్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి అధ్యక్షత వహించారు. మాజీ ఎంపిపి దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ ఈ పాంశాల ఫౌండేషన్ దగ్గర నుంచి ఈ స్థాయికి తీసుకు రావడంలో తమ కుటుంబం కృషి దాగి ఉందని చెప్పారు. ముఖ్యంగా తన అన్న అంజిరెడ్డి పాఠశాల అభివృద్ధి క్రమాన్ని తాము చివరి వరకు కొనసాగిస్తామని హామీ నిచ్చారు. ఎన్‌సిసి విద్యార్థులను తీర్చిదిద్దడం, పాఠశాల తీసుకోవాలని, అందుకు అవసరమైతే ఎంత ఖర్చయినా తాను భరిస్తానని చెప్పారు. ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, కూచిపూడి శ్రీనివాస రావు, వై.అపర్ణ, టి.పద్మావతి, నాగరాజు, రత్నజయంతి, ఆంజనేయులు, బివిఎన్ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసి అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు



ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గద్దె శ్వేతకు విశ్వేశ్వరయ్య, సాంకేతిక విద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. శ్వేత 'డేటా సెక్యూరిటీ ప్రొటెక్షన్ మెకానిజం ఫర్ క్లౌడ్ స్టోరేజి సిస్టమ్ విత్ ఫ్యాక్టర్ రీవోకబిలిటీ యూజింగ్ ఎన్క్రిప్షన్ ఫర్ ఎఫిషియంట్ కమ్యూనికేషన్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఆమెకు విశ్వేశ్వరయ్య యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జె.అముతరాజ్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ పిహెచ్‌డి స్టాఫ్ మొత్తం 135 మంది ఉన్నారన్నారు. శ్వేతను కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ అభినందించారు.

బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన జెసి

బాలికల విద్యాభ్యున్నతికి కృషి చేయాలని అదేశాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



విద్యార్థినులతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా జెసి

ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న బాలికలకు మెరుగైన వసతులు కల్పించి, వారి విద్యా అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సాంఘీక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. నరసరావుపేట పట్టణంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలో వసతులను, రికార్డులు, ఆహార పదార్థాల వస్తు సామాగ్రి, భోజనం వండుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్న భోజనం, ఇతర ఆహార పదార్థాల తయారు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం బాలికలతోను, వసతి గృహ వార్డెన్, సిబ్బంది లతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. వసతి గృహంలో ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి ఒబుల నాయుడు, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.



కెఎల్ యూనివర్సిటీ డైరెక్టర్‌ను అభినందిస్తున్న మలినేని యాజమాన్యం

ఐఐటి, ఎన్ఐటిలకు సాటిగా మలినేని

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో మెక్ స్కిల్స్ ఆధ్వర్యంలో సిఎస్ఈ నాలుగో సంవత్సరం విద్యార్థినులకు 36 గంటల హ్యాకథాన్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెఎల్ యూనివర్సిటి ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ డాక్టర్ బి.కిషోర్‌బాబు హాజరై మాట్లాడుతూ మలినేని విద్యాసంస్థలు ఐఐటి, ఎన్ఐటిలకు ధీటుగా పలు టెక్నికల్ బూట్ క్యాంప్‌లు నిర్వహిస్తూ విద్యార్థినులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతూ కార్పొరేట్ సంస్థల కొలువులు పొందేటట్టు చేస్తుందన్నారు. ఆయన తన వాక్పటిమతో విద్యార్థినులను ఉత్తేజపరిచారు.మలినేని అధినేత డాక్టర్ ఎం.పెరుమాళ్లు మాట్లాడుతూ విద్యార్థినులు కళాశాల నిర్వహించే హ్యాకథాన్ ప్రోగ్రామ్‌లతోపాటు, వివిధ టెక్నికల్ క్యాంప్‌లలో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకొని భవిష్యత్‌లో మంచి పొజిషన్స్‌లో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.అప్పారావు, సిఎస్ఈ హెడ్ రామస్వామి, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ పి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మలేరియా, డెంగ్యూ ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటిలో పెరిగే దోమలు, క్రిముల ద్వారా ప్రబలుతాయన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నగరపాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో 22 శానిటరీ డివిజన్ల వారీగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. మలేరియా విభాగ సిబ్బంది నగరంలోని ప్రతి ఇంటిని సర్వే చేసి నీళ్ల ట్యాంకులో, నీటి తొట్టెలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో తోక పురుగుల నివారణకు మందులు చల్లడం, ఖాళీ స్థలాల్లో ఉన్న నీటిలో గంబుషియా చేపలు, ఆయిల్ బాల్స్ వదులుతారన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వెహికిల్ మౌంటెడ్, హ్యాండ్ ఆపరేటెడ్ మెషిన్ల ద్వారా ఫాగింగ్ చేస్తున్నారని, ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ వసతి గహాలలో దోమల నియంత్రణకు ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే మాలాతియాన్ ఫాగింగ్ పూర్తి చేశారని పేర్కొన్నారు. ఇళ్ళల్లో పనికిరాని వస్తువుల్లో రోజుల తరబడి నీరు నిల్వచేయకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. నీటిని నిల్వ చేసే పాత్రలు, డ్రమ్ములు, తొట్టుల్లో వారానికి ఒక రోజు నీరు తొలగించి ఎండలో ఆరనివ్వాలన్నారు. ఇళ్లల్లో పనికిరాని వస్తువులను బోర్లించి ఉంచాలని, వర్షం నీరు నిల్వ ఉండకుండా చుసుకోవాలన్నారు. వ్యర్థాలను కాలువల్లో, ఖాళీ స్థలాల్లో వేయకూదని, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమతెరలను వినియోగించాలన్నారు.ఖాళీ స్తలాల్లో పిచ్చి మొక్కలు పెరగకుండా మెరక చేసుకోవాలని సూచించారు.

సురక్ష క్యాంపెయిన్‌లో 2.83 లక్షల పత్రాలు

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

గత నెలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుంటూరు జిల్లాలో 2,83,836 వినతులకు సంబంధించి సర్వీసు ధృవపత్రాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజల నుండి అర్జీలు అర్జీలు స్వీకరించారని, అనంతరం వాటిని పరిశీలించి, అర్హులకు పత్రాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ సురక్ష క్యాంపెయిన్ సందర్భంగా ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా సర్టిఫికెట్లు జారీ చేశామన్నారు. జూలై 1 నుండి 31 వ తేదీ వరకు 6,24,335 కుటుంబాలను వారి ఇంటి వద్ద జిల్లా యంత్రాంగం కలుసుకోవడం జరిగిందన్నారు. వారి నుండి 3,01,600 వినతులు స్వీకరించామని, అందులో 2,87,993 వినతులను పరిశీలించి 2,83,836 వినతులకు సంబంధించి సర్వీసు పత్రాలు అందించడం జరిగిందన్నారు. 4,157 వినతులను తిరస్కరించడం జరిగిందన్నారు. ఆదాయ , కుల ధవీకరణ , రెవెన్యూ , ఆధార్ వంటి 11 రకాల ధవీకరణ పత్రాలను ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండా ఉచితంగా అందించినట్లు చెప్పారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి పత్రాలు వున్నాయని , ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్స్ 1,41,382, ఆదాయ ధృవపత్రాలు 1,25,783, ఆధార్ అప్‌డేషన్స్ 10,226, రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు సంబంధించి 3,361, క్రొత్త రైస్ కార్డులు 1,322 , ఆరోఓఆర్ సర్టిఫికేట్స్ 1,146 , ఫ్యామిలి మెంబర్ సర్టిఫికేట్స్ 1,005, సీసీఆర్సీ కార్డులు 841 తదితరాలు ఉన్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లోనూ అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవలు అందించాలని కోరారు. సమావేశంలో జేసీ జి.రాజకుమారి, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు తదితరులున్నారు.

డాక్టరేట్ పొందిన రాఘవయ్య,శ్రీవాణి దంపతులకు సన్మానం

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్.



డాక్టరేట్ పొందిన దంపతులను సత్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, పాశం రామారావు

సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన పెదనందిపాడు పిఎఎస్ కళాశాల ప్రిన్సిపల్ గుర్రం వీర రాఘవయ్య, శ్రీవాణి దంపతులు తమ తల్లిదండ్రులు సహకారంతో కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఇరువురు డాక్టరేట్ పొందటం హర్షిణీయమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో పెదనందిపాడు కళాశాల ప్రిన్సిపల్ వీర రాఘవయ్య వీవీటిలో పని చేస్తున్న శ్రీవాణి దంపతులను డాక్టరేట్‌లు పొందిన సందర్భంగా కె ఎస్ లక్ష్మణరావు, పాశం రామారావు విజ్ఞాన కేంద్రాం తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజ్ఞాన్ కేంద్రాల ద్వారా పేద విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, మహిళలకు కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణ లాంటి సేవలు అందించడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ కాకుమాను నాగేశ్వరరావు, ఆచార్యులు కే హరిబాబు, డాక్టర్ హనుమంతరావు ఆర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతి న్యాయవిద్యార్థీ సోషల్ ఇంజినీరే

ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నర్రా శ్రీనివాసరావు

న్యాయ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి సోషల్ ఇంజినీరేనని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ, ఏపీ హైకోర్ట్ అడ్వకేట్ ఎన్.శ్రీనివాసరావు అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలోని లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'న్యాయవిద్య- కొత్త మార్గాలు' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయర్లేనని పేర్కొన్నారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతిరోజూ సమాజంలో ఎటువంటి సంఘటనలు, పరిణామాలు సంభవిస్తున్నాయో గమనిస్తూ ఉండాలన్నారు. న్యాయవాది వత్తి సవాళ్లతో కూడుకున్నదని, ఇందులో రాణించాలనుకునే విద్యార్థులు పుస్తకాలు, జర్నల్స్ బాగా చదవాలన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందు వల్ల న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు. క్రిమినల్, సివిల్, మాట్రిమోనియల్, కమర్షియల్, లేబర్, వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.

కాల్వల పూడికతీతలో నిర్లక్ష్యం

అధికారుల చర్యలతో రైతులకు మానసిక క్షోభ

జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-తెనాలి

కాలువల ఆధునీకరణపై ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వల్ల రైతులు మానసిన క్షోభకు గురవుతున్నారని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి కొత్తపేటలోని ఆయన నివాసంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. సాగునీటి కాలువల్లో గుర్రపుడెక్క, తూటికాడ తొలగించటంలో ప్రభుత్వం తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. రూ.21కోట్లు నీటి తీరువా వసూలు చేసి, దాని ద్వారానే కాలువల పూడికతీత చేపట్టాలని ప్రభుత్వం అధికారులను అదేశించటం దుర్మార్గమన్నారు. ఆధునీకరణకు సంబంధించి అధికారులు 243 పనులు గుర్తించి, ప్రభుత్వానికి నివేదిక పంపితే ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. పైగా జూన్ ఏడున కాలువలకు నీరు విడుదల చేసి, ఆ సమయంలో కాలువల మరమ్మతులకు టెండర్లు పిలవటం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యంతో ఏదైనా పంట నష్టం జరిగితే, దానిని తట్టుకోలేని రైతులు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే ఆ పాపం ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. నాలుగేళ్లలో ప్రభుత్వం కాలువల ఆధునీకరణకు చర్యలు తీసుకోలేదని, ఇటీవల ఖాజీపేట గ్రామంలో రైతులు సొంతనిధులతో పంట కాలువ సరిచేయించుకున్నారన్నారు. ఖాజీపేట, తెనాలి, కొలకలూరు, నందివెలుగు, అత్తోట, కొల్లిపర తదతర ప్రాంతాల్లో కాలువల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. తెనాలి పట్టణంలో ప్రవహించే మూడు కాలువల్లోనూ పూడిక తీయించటంలో అధికారుల విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలపై స్పందించాలని, అలాగే ఇరిగేషన్ మంత్రి, ప్రభుత్వం స్పందించి కాలువల ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు బండారు రవికాంత్, దివ్వెల మదుబాబు, హరిదాసు గౌరిశంకర్, జాకీర్ అహ్మద్, షేక్ కాలేషా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్